## వీఎన్ఆర్ కళాశాలను సందర్శించిన

# 'ఇండో అమెరికన్ యూనివర్సిటీ'ల బృందం

**నిజాంపేట:** బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి సాంకేతిక కళాశాలను 'ఇండో అమెరికన్ ఎడ్యుకేషన్ సమిట్ అండ్ ఎక్స్‌పో-2013' బృందం సోమవారం సందర్శించింది. అమెరికాలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన 9 మంది సభ్యుల బృందం ప్రొఫెసర్ అకిన్ బోగన్ తోలులూప్ నేతృత్వంలో ఇక్కడికి వచ్చింది. ఈ సందర్భంగా వీఎన్ఆర్‌లో అమలవుతున్న విద్యాబోధన, సాంకేతిక అంశాలకు చెందిన ప్రతి విభాగాన్ని పరిశీలించారు. బృందానికి నేతృత్వం వహించిన అకిన్ బోగన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలు వీఎవఎన్ఆర్ విద్యాసంస్థలతో త్వరలో ఒప్పందం చేసుకోనున్నా యన్నారు. దీంతో ఇక్కడి విద్యాబోధనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, అధ్యాపకుల అంతర్గత బదిలీ వంటివి చేసుకునే వీలుందన్నారు. ఇక్కడి విద్యాప్రమాణాలకు



**సందర్శనకు వచ్చిన బృంద సభ్యులు**

అనుగుణంగా తాము అక్కడి యూనివర్సిటీల్లో విద్యావకాశాల్ని తీర్చిదిద్దుతామన్నారు. విజ్ఞాన్ ప్రధాన పరిపాలనాధికారి జె.ఎం.నాయుడు, డైరెక్టర్లు ఎ.ఎస్.రావు, సుభానందరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.డి.నాయుడు, వైస్ ప్రిన్సిపల్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.